విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఫిబ్రవరి 2025

నిరుపయోగంగా పోలీస్ క్వార్టర్స్

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ శిథిలమైపోయింది. ఈ క్వార్టర్స్ భవన సముదాయం నిర్మించిన 13ఏళ్లకు నిరూపాయంగా ఉంది. పని చేసే చోట నివాసం ఉంటూ ప్రజలకు నిత్య అందుబాటులో ఉండేలా పోలీస్ శాఖ మండల కేంద్రంలో పోలీస్ క్వార్టర్స్ నిర్మించింది. శిథిలవస్థలో ఉన్న నార్పల పోలీస్ క్వార్టర్స్ నేడు కోలుకోలేని స్థితిలో ఉంది. అధికారులు వాటికి మరమ్మత్తులు చేయడం గాని ఏలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. దీని కూల్చివేయడం గాని చేయలేదు. గదులు కున్న తలుపులు పూర్తిగా ఊడిపోయాయి అధికారులు కూడా వాటంతట అవే కూలిపోతాయేమోనని ఎదురు చూసి పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వేసవి కాలం మొదలు కావడంతో నీడను సేద్రించడానికి నిత్యం ప్రజలు అటువైపు వెళ్తుంటారు. పోలీస్ క్వార్టర్స్ ఎప్పుడు కూలిపోతుందని చుట్టూ ఉన్న కాలనీ వాసులు అల్లాడిపోతున్నారు. నిత్యం ఆ పరిసర ప్రాంతంలో చిన్నపిల్లలు ఆటలాడుతూ ఉంటారు. పొరపాటున పోలీస్ క్వార్టర్స్ కూలిపోతే చుట్టుపక్కన కుటుంబాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని పలువురు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పట్టణమంతా శబ్ద కాలుష్యమే

పట్టించుకోని అధికారులు..

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణమంతటా శబ్ధ కాలుష్యంతో ప్రజలు విసికెత్తిపోయారు. బజారుకు రావాలంటే భయపడుతున్నారు. పట్టణంలో ప్రధానమైన అంబేద్కర్ విగ్రహం సర్కిల్లో ఎప్పుడూ రద్దీగా వుంటుంది. వందలాది వాహనాలు వేలాదిమంది ప్రజలు ఎప్పుడు రద్దీతో కూడిన ఆసర్కిల్లో విగ్రహం చుట్టూ తొమ్మిది తోపుడు బండ్లు వుంటాయి. ఆబండ్ల పై వ్యాపార మైకులు పోటీలు పడి ఒకరిని మించి ఒకరు ఎక్కువ శబ్ధం చేస్తూ, దీని వల్ల ఎక్కువ ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, ఒక వైపు వాహనాల శబ్దాలు మరోవైపు తోపుడు బండ్ల పైన మైకులతో ప్రజలు తాళలేక పోతున్నారని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటివల్ల ప్రజలకు ప్రమాదాలు రక్తపోటు జరిగే అవకాశాలు మిన్నగా ఉన్నాయని ప్రయాణీకులు బాటసారులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని పోలీసులు ఎందుకు నిరంత్రించలేక పోతున్నారని, ఇందులో ఏదో మతలబువుందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుందంటున్నారు.

ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనంతపురం: మీటర్ రీడర్స్‌కు విద్యుత్ రంగంలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో మంగళవారం ఫిబ్రవరి 20 తేదీన విజయవాడలో జరుగు విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మీటర్ రీడర్స్ ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో పనిచేస్తూ కాంట్రాక్టర్లతో దోపిడీకి గురవుతున్నారన్నారు. విద్యుత్ రంగంలో వచ్చిన స్మాట్ మీటర్స్ విధానంతో రీడర్స్ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. మీటర్ రీడర్స్‌కు విద్యుత్ రంగంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్ సమస్యలపై దశలవారీగా ఆందోళన నిర్వహించడానికి ఫిబ్రవరి 20న జరుగు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగరప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి,మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,అనంతపురం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి రాము,నాయకులు శాన్వాస్, సలీం,భాష తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-శింగనమల: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో శింగనమల మండలం కల్లుమడి, తరిమెల గ్రామాలలో అర్జీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, నివాస స్థలాలు పక్కా గృహలు రాని లబ్ధిదారులుతో మాట్లాడి వారికి అర్జీలు రాయించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘము నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్ ,రామసుబ్బారెడ్డి, సుంకన్న, సురేష్ ,నాగరాజు, నల్లప్ప, అదెమ్మ, నల్లమ్మ, నాగవేణి,చికెన్ బాషా,మసూద్ వలి, వేంకటేశ్ రెడ్డి, మాబాషా, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు.. నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: స్థానిక కెఐఏ మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులో ధర్మవరం మండలం మాల్కా పురం గ్రామానికి చెందిన దేవరకొండ కాశప్ప ఏకాశిను హత్యకు గురయినట్లు ఈనెల 2వ తేదీ అనంతపురం రూరల్ పోలీసులు గుర్తించారు. హతుడి భార్య దేవరకొండ సౌభాగ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని సి.ఐ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. దేవరకొండ కాశప్ప, భార్య సౌభాగ్యలు స్థానిక కక్కలపల్లి టమోటా మండిలో కూలీలతో మేస్త్రీ పని చేయించి తిరిగి గ్రామానికి వెళ్ళే వారు. కాశప్ప 2 నెలల క్రితం తన పొలం అమ్మగా వచ్చిన డబ్బు తీసుకొని చీరల వ్యాపారం చేయదానికి హైదారాబాద్ కు వెళ్ళి అక్కడనే ఉండిపోయాడు. అతని భార్య సౌభాగ్య రోజు వచ్చి పనులు చేయించి వెళ్ళేది. ఈ క్రమంలో 2నెలల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ కు చెందిన నవాజ్ బేగ్, గౌస్ పీర్‌లు సౌభాగ్య దగ్గర పనికి చేరారు. సౌభాగ్య ,నవాజ్ బేగ్ ల మధ్య అక్రమ సంబంధం ఏర్పడి టమోటా మండిలో మొత్తం తెలిసిపోయింది. అక్రమ సంబంధం విషయం సౌభాగ్య భర్తకు కూడా తెలిసి గొడవపడి మీ ఇద్దరినీ చంపుతామని కూడా కాశప్ప హెచ్చరించాడు. అక్రమ సంబంధం విషయం తన భర్తకు కూడా తెలిసిపోయిందని, ఈ క్రమంలో భర్త అడ్డు తొలగించుకుంటే ప్రియుడితో హాయిగా ఉండొచ్చని సౌభాగ్య భావించింది. నవాజ్ తో చర్చించించింది. గౌస్ తో కలిసి భర్తను హత్య చేయాలని కోరింది. ఈనేపథ్యంలో ఈనెల ఒకటో తేదీ స్థానిక కియా మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులోకి కాశప్పను నవాజు, గౌస్‌లు నమ్మించి తీసుకెళ్లారు. ఫుల్లుగా మద్యం తాపించి ఖాళీ బీరు బాటిల్ మరియు బండరాయితో బాది హత్య చేశారు. ఎవరికి అనుమానం కలగకూడదని సౌభాగ్య పోలీసులకు తన భర్తను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని ఈనెల 3వ తేదీ న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు చేదింపు పనిలో నిమగ్నమైన సీఐ ఎన్ శేఖర్ కు పక్కా సమాచారం అందింది. అనంతపురం రూరల్ డిఎస్పి టీ వెంకటేష్ ఆదేశాల మేరకు సీఐ ఎన్ శేఖర్, ఎస్ఐ కె రాంబాబుల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక ఆర్డీటీ స్టేడియం వద్ద ఉన్న ఈ ముగ్గురు నిందితులని అరెస్టు చేశారు.

వైద్యులు మాయం

ఖాళీగా దర్శనమిస్తున్న వైద్యుల కుర్చీలు

విశాలాంధ్ర-శింగనమల:నియోజకవర్గ కేంద్రమైన శింగనమల ప్రభుత్వ వైద్యశాలలో 24గంటలు వైద్యులు రోగులకు చికిత్స అందించాలని ఉన్నా దీన్ని తుంగలో తొక్కి శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విధులకు పంగనామాలు పెట్టి మధ్యాహ్నం రెండు గంటలకే కుర్చీలు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. ఎన్నిసార్లు జిల్లా స్థాయి అధికారులకు, తెలియజేసినసూ, తూతూ మంత్రంగా విచారణలు జరిపి వైద్యులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, సక్రమమైన వైద్యం అందక ఆసుపత్రికి వచ్చిన రోగులు నిరాశ నిస్పృహలతో వెను తిరగాల్సిన పరిస్థితి దాపురి ంచిందని ప్రజలు వాపోతున్నారు. ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం కూడా అందించక, అడిగిన వారిపై సిబ్బంది దౌర్జన్యాలకు పాల్పడుతూ రోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నా రని వాపోతున్నారు. రాత్రింబవళ్లు ఉండాల్సిన డాక్టర్లు మధ్యాహ్నానికే వెళ్లిపోతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆసుపత్రిలో వైద్య సేవలు, ఈసీజీ, ఎక్స్‌రే, రక్త పరీక్షల యంత్రాలు, సక్రమంగా పనిచేయక రోగులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, రోగుల సౌకర్యార్థమై, రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్స్‌రే, యంత్రాలను తక్షణమే ఆధునీకరించి ఆసుపత్రి సిబ్బందిని గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మెడికల్ అధికారి, సిహెచ్‌సి వైద్య సిబ్బంది పై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-గార్లదిన్నె : మండలంలోని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని బోయగిరి, వడ్డగిరి, అంబేద్కర్ కాలనీల దాదాపుగా సంవత్సరాల తరబడి 4,5 వీధిలో మురికి నీరు వర్షపు నీరు మొత్తం డ్రైనేజీ వడ్డేగేరిలోనికి వచ్చి ఈ మురికి నీరు ఇళ్లల్లోకి వెళ్లేవి. ఆ ప్రాంతమంతా మురికి నీటితో దుర్గంధం వెదజల్లేది అక్కడ నివాస మున్న ప్రజలు చాలా కాలంగా అనారోగ్యాలకు పాలవుతున్నారు. అక్కడున్న స్థానికులు తమ ఇల్లు నమ్ముకుని పోదామా లేదా అన్నంత దీనమైన పరిస్థితికి వచ్చారంటే వారి పరిస్థితిని ధనసీయం అర్థం చేసుకొని మంగళవారం కల్లూరు గ్రామపంచాయతీ వారు శాశ్వత పరిష్కారం చూప దానికి జెసిబిలతో ఆ పరిసరాలు ప్రాంతాలను శుభ్రపరచడానికి ఎంతో కృషి చేస్తున్నారు. అక్కడి స్థానిక ప్రజలు కల్లూరు గ్రామపంచాయతీ వారి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పాతకోట, పోరాట కాలనీ, ఏటిగడ్డ పాలెం, ఎనిమిదవ వార్డు తదితర ప్రాంతాలలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం మూడవ రోజు అర్జీల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మానానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. అంతే కాకుండా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజి, నాగేంద్ర ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు యాదవ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసింహ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తోడ్పాటు

విశాలాంధ్ర - రాప్తాడు : పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు కుటుంబాలకు తోడ్పాటునందిస్తాయని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు, ప్రసన్నాయపల్లి గ్రామాల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, అక్కడి వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కూలీలు పనుల సమయంలో ఎండవేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, పరందామ, ఫీల్డ్ అసిస్టెంట్లు తలారి శివ, వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

వాట్సప్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - తాడిపత్రి : మన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన వాట్సప్ సేవలను విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏఏఓ ఎస్. నరసప్ప ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ అప్ ద్వారా మనమిత్ర సేవా విధానాన్ని విద్యుత్ శాఖ బిల్లుల చెల్లింపునకు పూర్తీ స్థాయిలో వినియోగ దారులు సులభంగా, ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా బిల్లులు చెల్లింపు చేసే విధానాన్ని విధానాన్ని తాడిపత్రి విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిందన్నారు. భాగంగానే ఏపీఎస్పిడిసిఎల్ డివిజన్లోని అన్ని విద్యుత్ కేంద్రాల వద్ద ప్రజలకు అవగాహన కొరకు భ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. కావున ఈ మన మిత్ర ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపు పద్ధతిని వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర ఏది బాబు..?

- 9 నెలలు తిరక్కుండానే 1.26 లక్షల కోట్ల అప్పు
- మంగళవారం అప్పులవారంగా మార్చిన బాబు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధరలు అందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు చేసిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పండుతుంటే ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నిత్యం గత ప్రభుత్వం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీ మాత్రమే చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తే ఇప్పటికే ఈ ప్రభుత్వం 1.50లక్షల పింఛన్లకు కోత పెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 9నెలలు కూడా కాకుండానే ఏకంగా రూ.1.26 లక్షల కోట్లు అప్పు తెచ్చారన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య కూడా ఎదురవుతోందని ఇప్పటికే శింగనమల, నార్పల, పామిడి వంటి మండలాల్లో నీటి ఇక్కట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రైతు సమస్యలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రతి సోమవారం స్పందనలో ఇస్తున్న అర్జీలకు కూడా పరిష్కారం లభించడం లేదన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఈర్వోలు నిర్లక్ష్యం వీడి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలకు ముందు బహిరంగ సభల్లో నాణ్యమైన మద్యం ఇస్తాను బాగా తాగండి అని ప్రచారం చేసిన రాజకీయ నాయకుడు ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబు మాత్రమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం వ్యాపారంలో మంత్రులు, ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉందన్నారు. అందుకే మార్జిన్ పెంచి దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మద్యం ద్వారా ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం వస్తుందని 14 శాతం మార్జిన్ పెంచడం వెనుక ప్రభుత్వ అధినేత, వ్యాపారస్తులకు మధ్య అగ్రిమెంట్ జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర శేఖర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లెల వేణు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు.

ఉన్నతమైన శిఖరాలను అదిరోహించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : బాలికలు బాల్యవివాహాలు చేసుకోకుడదని, బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదిగాలని బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసుల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజిబివిలో బాలకలతో సమావేశం నిర్వహించి. రోడ్డు భద్రతా వారోత్సవాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికలకు వివరించారు. కుటుంబ సభ్యులు తండ్రి, లేదా మీ సోదరులు హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనలు నడుపుతుంటాని అలా కాకుండా హెల్మెంట్ దరించేలా ఇంట్లో నచ్చజేప్పలని తెలిపారు. అడఎల్లలు మాటా కచ్చితంగా వింటారని ఎస్ఐ సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి పోక్సో పై చైతన్యం పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమలమ్మ తదితరలు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సభలు

విశాలాంధ్ర-యాడికి: అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి సూచనలు సలహాలతో యాడికి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో సిఐ ఈరన్న తన సిబ్బందితో కలిసి సందర్శించి మంగళబవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఈరన్న మాట్లాడుతూ సమస్యలేవైనా ఉంటే ముందుగా తెలియజేయాలని నిట్టూరు, గుడిపాడు కుందనకోట కమలపాడు గ్రామాల్లో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో ప్రజలకు తెలియజేశారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించే ప్రసక్తే లేదని, దీంతోపాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్,ట్రాఫిక్ పై అవగాహన, డయల్ 100, సైబర్ వాలంటీర్ గురించి తెలిపారు మరీ ప్రధానంగా సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

పట్టాభిరాముడికి పట్టువస్త్రాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పట్టాభిరాముడికి ప్రత్యేకంగా చేయించిన పట్టు వస్త్రాలు సమర్పించి తన దైవభక్తిని చాటుకుని అందరినీ ఆకట్టుకున్నాడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు. కళ్యాణదుర్గంలోని కోటలో వెలసిన పట్టాభి రామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ధర్మవరం నుండి తెప్పించిన ప్రత్యేక పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులు లక్ష పుష్పాలు తెచ్చి సీతారాములకు ప్రత్యేక పూజలు చేయించడం ఆకర్షణగా నిలిచిఒది. ఈ అరుదైన ఆచారం బహుశా మరె క్కడ జరిగి ఉండదని స్థానిక గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు అంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం మమ్మల్ని ఆకట్టుకుందని మైనార్టీ సోదరులు అభివర్ణించారు. దేవుడు అందరికీ ఒక్కడేనని, వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నా అందరి బాగోగులు చూసేది దైవమేనని మైనార్టీ సోదరులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులుఈ సందర్భంగా మైనార్టీ సోదరులను సన్మానించారు. ఈనెల 6న నుండి జరుగుతున్న బ్రహ్మోత్సవాలు 14 వరకు జరుగుతున్నాయి. 12న రథోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

విద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ మల్లెల జగదీష్, మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప, చేతుల మీదుగా మాదిరి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు రూపొందించిన ప్రశ్న పత్రాలను సద్వినియోగం చేసుకొని పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సరఫరా బంద్

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ఎగువ కాలువకు నీటి సరఫరా బంద్ అయ్యాయి. బొమ్మనహాల్ సరిహద్దులోని తుంగభద్ర జలాలు ఆగిపోయాయి. ఇప్పటివరకు హెచ్ ఎల్ సి కి 29. 265 టీఎంసీల నీరు తీసుకున్నారు. తుంగభద్ర జలాశయం లో భారీగా వరద నీరు రావడంపై మార్చి నెల మొదటి వారం వరకు నీరు వస్తాయని ఆశించిన రైతులు హెచ్ఎల్సి ఆయకట్టు పరిధిలో రెండో సారి రబి సీజన్లో పంటలు సాగు చేశారు. అయితే నీరు సరాఫర బంద్ కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి ఆఖరి వరకైనా నీరు వచ్చి ఉంటే బోర్ల సహాయంతో పంట కొంతవరకైనా ఉండేదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాలు ఆగిపోవడంతో పంటలు ఎండబెట్టుకోవాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభోత్సవానికి హాజరైన నటులు

విశాలాంధ్ర-యాడికి:జిల్లా కేంద్రం అనంతపురంలో సోమవారం జరిగిన ఓ టీవీ ఛానల్ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలు వురు యాడికి పట్టణానికి చెందిన నటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ యాడికి మండల కార్యదర్శి ప్రముఖ పౌరాణిక నటుడు జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఛానల్ మంచి మంచి కార్యక్రమాలతో పలువురి మన్నన పొందాలని ఆకాంక్షించారు. ప్రముఖ నటులు జూటూరు అబ్దుల్ రజాక్, అబ్బా టీవీ డాక్టర్ హరిప్రసాద్, సాధు శేఖర్, మహబూబ్ బాషా, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ పీజీ ఎంబీఏ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ : శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో మంగళవారం డీమార్ట్, హైదరాబాద్ అనే బహుళ జాతీయ కంపెనీ చేపట్టిన ప్రాంగణ నియామకాలలో 18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నియమాకాలకు 250 మంది విద్యార్థులు హాజరుకాగా ఆన్లైన్, మౌఖిక, రాత పరీక్షల అనంతరం 18 మంది అభ్యర్థులు ఎంపిక కాబడ్డారని, వారిని హైదరాబాదు కేంద్రంగా సంస్థ లో హెచ్‌ఆర్ మేనేజర్లు గా నియమిస్తారని వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవితను కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాసన్, ప్రాంగణ నియమక అధికారి బాబా ఫక్రుద్దీన్ ,వహీదా ,విభాగాధిపతి సునీల్, రాఘువేంద్ర పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో ప్రజలకు తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలోభాగంగా మంగళవారం 48మందికి ఉచిత కంటి వైద్య కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో నలుగురికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమాన్ని యాడికి పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డా.పరమేశ్వర్ పర్య వీక్షించారు. 104 డిఇఓ శ్రీ ఏ అనిల్, యంపి హెచ్‌ఏలు మద్దిలేటి, జీనత్, ఆశా కార్య కర్త సీ.సావిత్రి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

చదువుతోనే పేదరిక నిర్మూలన

విశాలాంధ్ర - అగళి : గ్రామీణ ప్రాంతంలో పేదరికం నిర్మూలన కావాలంటే ఆది చదువుతోనే సాధ్యమవుతుందని అందుకు ప్రతి ఒక్కరూ తమ తమ పిల్లల పట్ల తారతమ్యం లేకుండా చదివించాలని ఆర్‌డిటి ఎటిఎల్ ఓబులేసు తెలిపారు. మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలోని కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఉన్నత చదువులు చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు చెక్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా రోళ్ల, అగళి మండలంలోని 12 మందికి 93 వేలు రూపాయల చెక్‌ను ఎ టి ఎల్ ఓబులేసు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అమ్మాయిలు, అబ్బాయిలు అనే తారతమ్యం లేకుండా సమానంగా ప్రోత్సహించి వారి బంగారు భవిష్యత్తు కూడా బాటలు వేయాలన్నారు. రోళ్ల, అగళి మండలంలోని ఉన్నత విద్యాబ్యాసం కోసం ప్రతి ఏటా 11.80లక్షలు మంజూరు చేస్తున్నాందన్నారు. ఎస్ సి,ఎస్ టి,బిసి, వర్గాల్లోని పిల్లలు చదువే ఆస్తిగా భావించి మంచి ప్రణాళికతో ముందు కూడా సాగాలని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిఓలు ఓబులేసు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

20 రోజుల్లో సాగునీరు

ఉన్నతాధికారులు హామీ...

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలంలోని మద్దిలేరు (యోగివేమన) ప్రాజెక్టు ద్వారా పరిసర ప్రాంతాల చెరువులన్నింటినీ 20 రోజుల్లో పూర్తిస్థాయిలో నీటితో నింపుతామని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము, హామీ ఇచ్చినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ తెలిపారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు వినతిని అనుసరించి, వేమయ్య యాదవ్ మంగళవారం అనంతపురంలోని ఎస్సీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామును కలిసి వినతిపత్రం అందజేశారు. రబీ పంటల సాగు కోసం ముదిగుబ్బ మండల రైతులకు మద్దిలేరు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో పాటు ప్రాజెక్టు పరిధిలోని చెరువులన్నింటిని నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత 25ఏళ్లుగా కాలువలు మరమ్మతులు జరగకపోవడంతో, నీరు వదిలినప్పుడల్లా లీకేజీలు, పూడికతో చివరి పొలాలకు నీరు అందడం లేదని అధికారులకు వివరించినట్లు వేమయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో, సిపిఐ రైతు సంఘం నాయకుల అభ్యర్థన మేరకు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కాలువల మరమ్మతులను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టు పరిధిలోని చెరువులన్నింటికీ 20 రోజుల్లో సాగునీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నగిరి కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

నీట్ పీజీ సీటు సాధించిన పి.దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్‌లో పీజీ కోర్స్‌ను ధర్మవరం పట్టణానికి చెందిన పచ్చా శంకర్ నాయుడు కుమారుడు పి.దుర్గాప్రసాద్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పీజీ ఫలితాలయందు అద్భుత ప్రతిభ కనపరిచి రాష్ట్ర ర్యాంకులో 1300లు సాధించడం జరిగిందన్నారు. నంద్యాలలోని శాంతిరాం మెడికల్ కళాశాల పల్మానాలజీ విభాగంలో పీజీ సీటును ప్రభుత్వ కోటాలో సాధించడం నడుమ కుప్పంలోని పిఈఎస్ కళాశాల యందు ఎంబీబీఎస్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాదును తల్లిదండ్రులు శంకర్ నాయుడు, వనజ, మిత్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

టేబల్ టెన్నిస్ విజేతగా కొంకల్లు జనార్దన్

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సు చదువుతున్న గుడిబండ మండలంలోని కొంకల్లు గ్రామానికి చెందిన శివన్న,మంజుళ దంపతుల కుమారుడు జనార్దన్ ఇటీవల నంద్యాల జిల్లాలోని మహానంది వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్ క్రీడల్లో విజేతగా నిలిచి బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా జనార్దన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అబ్బాయి విజేతగా నిలవడానికి కారణమైన మడకశిర ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సరోజినీ దేవి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్,స్అశిస్ కమల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ కరెన్సీ నోట్ల ముఠా అరెస్ట్

నకిలీ కరెన్సీ నోట్లు ,రెండు ద్విచక్ర వాహనాలు సీజ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను అరెస్టు చేసి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్పీ రత్న మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ కదిరిలో జనవరి ఏడవ తేదీన నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చి తప్పించుకు తిరుగుతున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ముదిగుబ్బ మండలం జిన్నేపల్లికి చెందిన నాగల అనే వ్యక్తి రెండు పొట్టేళ్లను 30 వేలకు కొనుగోలు చేసిన కర్ణాటకకు చెందిన నిందితులు ఆ రైతుకు నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. ఆలస్యంగా గుర్తించిన రైతు నాగల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీటీవీ ఫుటేజీలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి వద్ద అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 30 వేల రూపాయలు నకిలీ కరెన్సీ నోట్లు, రూ.20, 500 ఒరిజినల్ నగదు స్వాధీనం చేసుకొని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి చెందిన ఈ నిందితులు 6 లక్షల రూపాయలు నకిలీ కరెన్సీ నోట్లు ఓ వ్యక్తి నుంచి తెచ్చుకున్నారని దర్యాప్తులో భాగంగా ఆవ్యక్తి ఎవరన్నది తెలుసుకుంటామన్నారు. నిందితులు అనంతపురం, ఉరవకొండ ప్రాంతాల్లోని గొర్రెల సంతల్లో కూడా ఇలా నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చినట్లు సమాచారం ఉందని బాధితులు వారిని గుర్తించి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారిస్తామన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు నిర్వహణ చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : మార్చి 17వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓ విజయ సారథి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోనే మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మార్చి నెల 17వ తేదీన నిర్వహించే 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ముందస్తే ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ కృష్ణప్ప సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు 23730 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 449 కేంద్రాలను ఏర్పాటు చేసి చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగి ప్రాంతాలలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని పోలీసు అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పరీక్షలు జరుగు సమయంలో ఎవ్వరికి సెలఫోన్ అనుమతించబడవు. మార్చి 17 తేదీ నుండి 31 మార్చి వరకు 10తరగతి పరీక్షలు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించబడును. ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులను నిర్వహించవలెనని అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్లు భద్రపరుచుటకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం సమయములో పదో తరగతి ఓపెన్ స్కూల్ మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు 19 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 780 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ శ్రీనివాసులు, ఎస్పీడీసీ ఎల్ ప్రతినిధి రమణ రెడ్డి, లేబర్ అధికారి సూర్యనారాయణ, పోస్టుల అధికారి విజయ సాయి కుమార్, ఆర్టీసీ డిఎం రవిచంద్ర, డీఎంహెచ్వో ఫిరోజ్ బేగం, అధికారులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా విస్తృత స్థాయి సదస్సును జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పర్యవేక్షణలో ధర్మవరం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన జరగబోవు జిల్లా విస్పర్ధ స్థాయి సదస్సును జయప్రదం చేద్దామంటూ మంగళవారం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి,పెనుకొండ, మండలంలో విస్తృతంగా పర్యటించి పాత్రికేయులకు 13వ తేదీ జరిగే జిల్లా విస్తృత స్థాయి సదస్సుకు అందరూ తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు సత్య కుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, కొలుసు పార్థసారథి, సవితమ్మ, ఎంపీ పార్థసారథితో పాటుగా సత్య సాయి జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, హాజరవుతున్నారని ఈ కార్యక్రమం ధర్మవరంలోని సిఎన్బి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడునని సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్రస్థాయి వర్కింగ్ జర్నలిస్ట్ మహారథులు విచ్చేయుచున్నారని పాత్రికేయుల సమస్యలు వాటి మీద చర్చించడం జరుగుతుందని ప్రతి పాత్రికేయుడు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, మల్లికార్జున, ఆదినారాయణ, భాను ప్రకాష్, హరి ప్రసాద్,గోవిందులు పాల్గొన్నారు.

వన్ టౌన్ ఎస్ఐగా కేతన్న..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని వన్ టౌన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కేతన్నకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదే వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా కేతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. తదుపరి కేతన డిఎస్పి హేమంత్ కుమార్ ను, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కేతన్న మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తికి చట్ట ప్రకారం న్యాయం చేకూర్చగలని తెలిపారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కేతన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: జిల్లాలో బలిజ కాపు కులస్తులు అధిక శాతం ఉన్నందువలన వారికి కేటాయించిన సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలని మండల బలిజ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వము 2024- 25 ఆర్థిక సంవత్సరంగాను కాపు కార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాల యూనిట్లను తక్కువగా మంజూరు చేసిందని నియోజవర్గ వ్యాప్తంగా బలిజ కులస్తులు ఎక్కువగా ఉండటంతో వారిని దృష్టిలో పెట్టుకొని సబ్సిడీ యూనిట్లను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కుల ధృవీకరణ పత్రాలు త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, బీసీ, ఈ బీసీలతో సమానంగా వయోపరిమితి సడలింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చెన్న కృష్ణ, సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ రాయుడు, దాసరి శ్రీనివాసులు, నాగభూషణం, ఈశ్వరప్ప, రామాంజి,, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులకు చెక్..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆల్బెండజోల్తో కడుపులోని నులిపురుగులను నివారించవచ్చునని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.హర్షవర్ధన్, కళాశాల ఇన్చార్జ్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రేగాటిపల్లి రోడ్డులో గల వీరి కళాశాలలో నులిపురుగుల నివారణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీలకు మాత్రలను పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం పట్టణంలో 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఏఎన్ఎం తెలిపారు. 19సంవత్సరాల లోపు వయసు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శుభ్రమైన నీరు తాగాలని మూత కప్పి ఉంచిన ఆహారాన్ని భుజించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా పట్టాలు పొందిన వారిపై చర్యలు గైకొనండి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని రేగాటి పల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకులు దౌర్జన్యంగా అక్రమంగా ఆన్లైన్లో పొందుపరిచి పట్టాలు పొందడం జరిగిందని, అటువంటి వారిపై చర్యలు గైకొనాలని కోరుతూ ఆర్డిఓ మహేష్‌కు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో కేవలం రేగాటి పల్లె గ్రామమే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అక్రమాలకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు వైఎస్ఆర్సిపి నాయకులు తమ పలుకుబడి ఉపయోగించుకొని లబ్ధిదారులకు అన్యాయం చేయడం జరిగిందని ఆర్డిఓకు వివరించడం జరిగిందని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములపై విచారణ చేపట్టి ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు గైకొనాలని వారు తెలిపారు. స్పందించిన ఆర్డిఓ మాట్లాడుతూ తాను తాసిల్దార్ ద్వారా విచారణ చేపట్టి న్యాయం చేకూర్చుతానని హామీ ఇవ్వడం జరిగింది.

మానవత్వం చాటుకున్న అమ్మ ఫౌండేషన్

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని మాతృశ్రీ వృద్ధాశ్రమంలోని అనాథ బాలికలు ఉన్న విషయాన్ని తెలుసుకొన్న రమేష్ నాయక్ యువ సైన్యం టీం, అనంతపురం వాస్తవ్యులు అమ్మ ఫౌండేషన్ అధినేత తరిమెల రమణారెడ్డి బాలికలకు 30 వేల రూపాయల విలువ గల దుస్తులు, స్కూల్ బ్యాగ్స్ పుస్తకాలు, ఆశ్రమానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ బాలికలకు గొప్ప మనసుతో చేయూతనందించిన యువ సైన్యం టీం సభ్యులకు, అమ్మ ఫౌండేషన్ వారికి ఆశ్రమ వృద్ధులు, బాలికల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఈనెలలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీల అమలుకు సంబంధించి నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ వేతన సవరణ కమిటీని నియమించి మంచి ఫిట్మెంటుతో పిఆర్సి ఇస్తామని, సకాలంలో డీఏలు ఇస్తామని, వేల కోట్ల బకాయిలు విడతల వారీగా చెల్లింపులు చేస్తామని ప్రకటించి మేనిఫెస్టో లో సైతం చేర్చారని తెలిపారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడు మాసాలు గడుస్తున్నదని, హామీల అమలు కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగి జీతం తప్ప అవసరాలకు దాచుకున్న సొమ్ము లోన్లు పెట్టినా సంవత్సరాల తరబడి అందని పరిస్థితి ఉన్నదని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12వ వేతన సవరణ కమిటీని నియమించి ఉద్యోగి ఆకాంక్షలకు అనుగుణంగా మంచి ఫిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటించాలని, ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం పిఆర్‌సి ఆలస్యమవుతున్న దరిమిలా వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎపిజిఎల్ఐ పిఎఫ్ సరెండర్ లీవ్ బకాయిలు సుమారు 20 వేల కోట్లు ఉన్నాయని తక్షణం షెడ్యూల్ను ప్రకటించి విడతలవారీగా బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని వారి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులు రామాంజ నేయులు యాదవ్ మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పాఠశాలల పునర్విభజన ప్రక్రియలోని అసంబద్ధా లను తొలగించాలని, ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని సమాం తరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సంఘ పక్షాన కార్యాచరణ ప్రకటించి ఉద్యమ దారి పెట్టాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఎస్టియు జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, మురళి, సందీప్ ,రహీం, వెంకటరమణారెడ్డి, రమణయ్య, ముషీర్ అహ్మద్, సుదర్శన్, గోపాల్, వరలక్ష్మి, మంజు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

అకస్మిక తనిఖీలు ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్కానింగ్ సెంటర్ లపై తగు జాగ్రత్తలతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తూ రోగులకు మరిన్ని సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో పిసిపిఎన్ డిటి చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కావడం జరిగిందని వాటిపై ఎక్కడ ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతి స్కాన్ సెంటర్ ను రెగ్యులర్గా అన్ని ప్రభుత్వ విభాగముల వారు తనిఖీలు తప్పనిసరిగా చేయాలని వారు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరపరాదని, అందర్నీ కూడా తన ఆకస్మిక తనిఖీలో హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డేకాయ్ ఆపరేషన్ కూడా విధిగా జరపాలని తెలిపారు. చట్టముపై మహిళా సమైక్య సమావేశములలో ఉన్నత పాఠశాలలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో తప్పనిసరిగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తదుపరి డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్ మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు తప్పనిసరి అని, ప్రభుత్వ ఆదేశాలను తప్పక అమలు చేయాలని వారు తెలిపారు. తక్కువ వయసులోనే గర్భం దాల్చడం పై ఆందోళన కూడా తాము వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఐసిడిఎస్, పోలీస్, వాలంటరీ సంస్థలతో కలిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో బాబా ఫక్రుద్దీన్, డాక్టర్లు వెంకటేశ్వర్లు, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ సురేష్ నాయక్, రోటరీ క్లబ్ ప్రతినిధి నరేందర్ రెడ్డి, అన్నమయ్య సేవా మండలి సభ్యులు పోతిరెడ్డి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశం

విశాలాంధ్ర-రొళ్ల: మడకశిర నియోజకవర్గంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి మండల అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో విద్యుత్ శాఖ, ఎంఈఓ వ్యవసాయ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎంపీడీవో రామారావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి మడకశిర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్,డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

అంగన్వాడీలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డివిజన్ పరిధిలోని 5ఐసిడిఎస్ ప్రాజెక్టులలోఅంటే పెనుకొండ,సోమందేపల్లి,హిందూపురం,మడకశిర,గుడిబండ, మొత్తం కలిపి 27 అంగన్వాడి ఖాళీలకు గాను వచ్చిన దరఖాస్తుల నుంచి 55 మంది అర్హులైన అభ్యర్థులు హాజరు అవ్వాల్సిఉండగా 46 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవడం జరిగింది. ఇంటర్వ్యూలు ఆర్డిఓ ఆనంద్ కుమార్ అధ్యక్షతన పిడి సుధ వరలక్ష్మి, కలెక్ట్ చేశారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మంజువాణి, ఐదు ప్రాజెక్టుల సిడిపివోలు శాంత లక్ష్మి, నాగమల్లేశ్వరి, రాజేశ్వరి, శాంతి, సుధా వరలక్ష్మి, ఇంటర్వ్యూలను కొనసాగించారు.

ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మి జ్యోతుల ఉత్సవాలు

విశాలాంధ్ర- అగళి : మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో మంగళవారం కొల్లాపూరి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా కొల్లాపురి మహాలక్ష్మి జాతర ఉత్సవాలకు సోమవారం సాయంత్రం రత్నగిరి నుంచి అమ్మవారిని వివిధ రకాల పూలు ఆభరణాలతో వివిధ రకాలుగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వ్యాయిద్యాల నడుమ ఊరేగింపుగా నరసంబూది గ్రామానికి తీసుకొచ్చారు. మంగళవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్దలతో జ్యోతులను అర్పించారు. బుధవారం గ్రామంలో వాడవాడలా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. జ్యోతుల ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆక్రమణకు గురైన..

ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇల్లు కట్టుకున్న పేదల భూములను క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని కదిరి ఆర్డీవో వివియస్ శర్మ మంగళవారం ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పేదల ఆధీనంలోని భూములను క్రమబద్ధరించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా ఆయన కోరారు.

రహదారి భద్రతా సూచనలు పాటిద్దాం : ఆర్టీవో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: వాహనదారులు వాహనం నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించవలెనని కదిరి ఆర్టీవో వరప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. వాహనాలు వేగంగా నడపరాదు,హెల్మెట్ ధరించి వాహనం నడపవలెనని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి నడుపుట నేరమని అటువంటి వారి వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. విధిగా వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం వాహనదారులు, ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ ఎం మణికంత, కరెస్పాండెంట్ నాగరత్నమ్మ, పాఠశాల సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సామూహిక కార్యకలాపాల కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని మేదర, కుమ్మరి, శాలివాహన కులాలకు సంబంధించిన సామూహిక కార్యకలాపాల కోసం మూడు నుండి ఐదు మంది సభ్యులతో కూడిన గ్రూపులకు ఆర్థిక సహాయమును అందించడం జరుగుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రూపుకు ఏపీ బిసిసి ఎఫ్‌సి నుండి సహాయ భారం (50 శాతము) రూ.1, 50,000, బ్యాంకుల నుండి అప్పు (50 శాతం) రూ.1,50,000, యూనిట్ ఖర్చు 3నుండి 5 మంది సభ్యులతో కూడిన గ్రూపులకు మూడు లక్షల రూపాయలు, మేదర, కుమ్మరి శాలివాహన కులముల వారికి గ్రూపుగా మూడు నుండి ఐదు మందితో వెబ్సైట్ నందు సబ్సిడీ రుణముల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉచిత కంటి పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల ఏస్పీవియం డిగ్రీ కళాశాలల్లో పుట్టపర్తి అల్ట్రా విజన్ ఐ హాస్పిటల్ పీస్ వెల్ఫేర్ సొసైటీ పుట్టపర్తి ఆధ్వర్యంలో 100 కళాశాల విద్యార్థులకు 30 మంది సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన టాబ్లెట్స్, ఐడ్రాప్స్ వేశారు. అందులో 19 మంది విద్యార్థులకు కళ్ళ అద్దాలు అవసరమని గుర్తించి కళ్లద్దాల కోసం పుట్టపర్తి అల్ట్రా విజన్ ఐహాస్పిటల్ నందు సంప్రదించాలని తెలియజేశారు. అనంతరం కంటికి సంబంధిన విషయాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలం, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, రఘునాథ రెడ్డి, బాల మోహన్, కళాశాలల అధ్యాపకులు కవిత, ఆర్షియా, సుహాసిని ఐహాస్పిటల్ నుండి ఆప్టోమెట్రిక్స్ స్రవంతి, సుధాకర్, సాయి మనోహర్, యస్మీన్, లిఖిత, స్పందన, నందిని, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

బావిలో వివాహిత శవం

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద రీతిలో మృతిచెందింది. కళ్యాణి(30) గ్రామంలోని ఒక బావిలో శవమై తేలింది. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా తెలియలేదు. ఇది ఆత్మహత్యా.. హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం కొరకు మృతదేహాన్నికదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జేసీబీ,ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర - అగళి : ఇసుక తరలింపుకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తరలిస్తున్నారనే సమాచారం రావడంతో ఎస్సై వీరేష్ తన సిబ్బందితో వెళ్లి జెసిబి ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. మండలంలోని ఉప్పర తొనసనపల్లి గ్రామ సమీపంలోని వంకలో మంగళవారం తెల్లవారుజామున ఇసుకను జెసిబితో నింపుతున్నారని సమాచారం రావడంతో వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కర్ణాటక ప్రాంతం ఉప్పరపాళ్యంకు చెందిన పాత లింగయ్యకు చెందిన ట్రాక్టర్‌ను, అగలి మండలం పి బ్యాడిగెర గ్రామానికి చెందిన కిరణ్‌కు చెందిన జెసిబిని టాక్టర్‌లోకి ఇసుకను లోడ్ చేస్తుండగా పట్టుకున్నారు. దీంతో ట్రాక్టర్ జెసిబిని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఫిబ్రవరి 2025

నేడే ఆఖరు గడువు..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రభుత్వం స్వయం ఉపాధి కింద బిసి,ఓసి సబ్సిడీ రుణాల దరఖాస్తుకు ఈ రోజు బుధవారం మాత్రమే గడువు ఉన్నదని,దరఖాస్తులు చేయనివారు సచివాలయంలో గాని, ఆన్ లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో అంజినప్ప తెలిపారు. ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ తీసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలోని ప్రతి రైతు ఆ గ్రామానికి సంబంధించిన రైతు సేవా సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 25 లోగా తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత ప్రతీ రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య వస్తుందని,ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతును గుర్తించడంలో తోడ్పడి,వారికి ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ సబ్సిడీలు,పంటల భీమా ,ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి అధికారిక గుర్తింపుగా పని చేస్తుందని తెలిపారు. రైతులు ఆధార్ నెంబర్,ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబరు,భూమి రికార్డుల వివరాలను(పట్టాదారు పాస్ బుక్) తీసుకుని గ్రామంలోని రైతు సేవా సిబ్బందికి అందించాలని,గ్రామంలో లేని రైతులు ఆర్ ఎస్ కె సిబ్బందిని ఫోన్ లో సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

గర్భవతులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పారిశ్రామికవేత్త సి.వి రమణారెడ్డి డెవలప్మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భవతులకు ఆరోగ్య కేంద్రంలో ఉచిత భోజన వసతి కల్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాయల చెరువు పీహెచ్సీ నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజు ఆధ్వర్యంలో హెడ్ కౌంటు మీద ఇంటింటి సర్వే ఇమ్యునేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏఎన్ఎం లకు ఆశాలకు వెక్టార్ కంట్రోల్ ఐజిన్ మీద మరియు ఫ్రైడే ఫ్రైడే మీద గ్రామంలో నీ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేష్ సి హెచ్ ఓ జుబేదా పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి , మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గర్భిణి స్త్రీలకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం జరిగిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నకు వచ్చిన గర్భిణీ స్త్రీలు వారి సహాయకులకు, సిబ్బందికి రాకెట్ల గ్రామానికి చెందిన ముతులూరు స్వరాజ్య లక్ష్మీ ముత్తులూరు పద్మవాణిలు వారి తల్లిదండ్రులు దివంగత డాక్టర్ ముత్తులూరు ఓబన్న దివంగత డాక్టర్ ముత్తులూరు భారత లక్ష్మీ ల జ్ఞాపకార్థం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్ నాయక్, పెన్నా అహోబిలం ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్‌ల చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు ఉప సర్పంచ్ రామిరెడ్డి రామన్న సి హెచ్ ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుటర్ ఎస్ఎండి షఫీ ,శేఖర్ స్వర్ణలత సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన

విశాలాంధ్ర-పుట్టపర్తి: రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం గణేష్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం సాయి ఆరామంలో ఆటో డ్రైవర్లతో సమావేశమైన డిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వేగం కన్నా క్షేమము ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ కలిగి ఉండాలన్నారు. ప్రపంచ దేశాల నుంచి పుట్టపర్తికి సేవాదృక్పథంతో భక్తులు వస్తుంటారని అటువంటి భక్తుల పట్ల ఆటో డ్రైవర్లు కూడా సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఎవరైనా పొరపాటున ఆటోల్లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి వారికి అప్పగించాలని సూచించారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు ఆటోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు సిఐలు సురేష్ కుమార్, ఇందిర, పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న, పట్టణ ఎస్సై శ్రీరాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు: గర్భవతులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ శివకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 70 మంది గర్భవతులకు బి.పి, షుగర్, రక్త పరీక్షలు, ఇతర పరీక్షలు చేశారు. ఎక్కువ ప్రమాదకర గర్భవతులకు ప్రత్యేకంగా పరీక్షలు చేశారు. పౌష్టికాహారం పట్ల గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వచ్చిన గర్భవతులకు ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న మగ్ధలీనా, విజయశ్రీ పౌష్టికాహార భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యమంలో సీహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్లు అరుణ, నరసింహ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, ఫార్మసిస్టు మూర్తి, ఎం.ఎల్.హెచ్.పి.లు ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన చింతాకు లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతోందని తన దృష్టికి రావడంతో నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి వెంకటరమణ మంగళవారం గురుగుంట్ల గ్రామానికి వెళ్లి లక్ష్మమ్మ వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. దాసరి వెంకటరమణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక సాయం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా పేదలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, జిల్లా రెడ్క్రాస్ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డిపో ఆవరణములో రక్త దాన శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, స్థానిక యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ సహకారాలతో సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు కన్ను అతి ముఖ్యమైన భాగము అని, ప్రయాణికులను సుఖవంతంగా చేర్చడానికి, కన్ను అతి ప్రధానమైనదని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డ్రైవర్లకు రక్తదానము పై అవగాహన కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి డ్రైవరు కంటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా తెలపడం జరిగిందని తెలిపారు. తదుపరి శ్రీ సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు మాటాడుతూ రెడ్ క్రాస్ సంస్థలు రక్త సేకరణ అనే కార్యక్రమం అతి ముఖ్యమైనదని, రక్తదానంపై తాము ఇప్పటికే పలుచోట్ల ప్రజలకు యువతి యువకులకు అవగాహన సదస్సును కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 22 మంది ఆర్టీసీ సిబ్బంది రక్తదానం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థతో పాటు స్థానికంగా ఉన్న యువర్స్ ఫౌండేషన్ వారితో కూడా సమన్వయంతో తాము సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్. నరసింహులు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్చార్జ్ శ్రీరాములు,గ్యారేజీ ఇంచార్జ్ సికిందర్‌లు పాల్గొన్నారు.

రైతులకు సలహాలు సూచనలు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల 2 రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా వేరు శనగ పంట పొలాన్ని పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. సూక్ష్మ ధాతు లోపాలను చీడ పీడలను గమనించి సూక్ష్మ ధాతు లోపాలకు ఫార్ములా సిక్స్ ను పిచికారి చేసుకోవాలని సూచించారు. లద్దెపురుగులకు పచ్చ పురుగులకు ఇమామెక్టిన్ బెంజైట్ లాంటి పురుగుమందులను పిచికారి చేసుకుంటే ఉధృతుని తగ్గించొచ్చు అని రైతులకు వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ (అఫర్) ప్రవేశపెట్టిందని ఇందులో భూమి కలిగిన ప్రతి రైతు మీ ఆధార్ కార్డును మీ పట్టా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ తో మీ స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది నీ సంప్రదించిన ఎడల మీకు 11 నెంబర్ల యూనిక్ ఐడిని ఇస్తారు ఈ 11 అంకెల యూనిక్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే భవిష్యత్తులో పిఎం కిసాన్‌కు గాని అన్నదాత సుఖీభవకు గాని భవిష్యత్తులో పంట నష్టపరిహారాలు ఇన్సూరెన్స్ లాంటివి పొందాలంటే కచ్చితంగా ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్ లో నమోదు చేసుకోవాలని రైతు సోదరులకు వివరించారు కార్యక్రమంలో స్థానిక రైతులు ఆర్ఎస్కే సిబ్బంది ఆంజనేయులు, నీలిమ పాల్గొన్నారు.

బాల్యవివాహాలుపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ మంగళవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణి స్త్రీలకు అన్నిరకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుటర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సరైన పోషకాహారం భుజించాలని రక్తహీనత రాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో కాన్పులు సురక్షిత మని ఇంటివద్ద కాన్పులు మంచివి కావని తెలిపారు. బాల్యవివాహాలు వలన అనేక అనర్థాలకు మూలమని ఈ డోచ్చాకే పెళ్లి చేయాలని సూచించారు. బాల్యవివాహాల వలన శారీరక మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, పుట్టబోయే పిల్లల పై అనారోగ్య కర ప్రభావం పడుతుందని వివరించారు. అలాగేలింగవివక్ష చూపరాదని బాలురు బాలికలు సమానమని వివరించారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి భృణ హత్యలకు పాల్పడితే పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. వైద్య సిబ్బంది శేఖర్ స్వర్ణలత, భవాని, భారతి, హెబ్సిబా హిమబిందు, నాగసురేఖ, తదితరులు పాల్గొన్నారు.

సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో ఎంపీడీవో కార్యలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్వో రమాదేవి ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి ఎంపీపీ మాధవి ఎంపీటీసీ కదిరప్ప వీరు మాట్లాడుతూ ఎన్టీఆర్ హౌసింగ్ 500 నుండి 600 వరకు గుంతకల్లు ప్లాట్లు అవసరమవుతాయి ఇప్పుడు 300 శాంక్షన్ అయినాయి గతంలో ఐదు సంవత్సరాల నుండి హౌసింగ్ పూర్తిస్థాయిలో జరగలేదు 2006 నుండి 2013 14 శాంక్షన్ అయినటువంటి వారు కూడా ఉన్నాయి వెరిఫికేషన్ చేయించి శాంక్షన్ చేస్తామని అలాగే వ్యవసాయం లో పీఎం కిసాన్ అమౌంట్ పడుతుంది కేవైసీ చేసుకునే రైతులు ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలి అలాగే ఫార్మర్ లాగిన్ యూనిట్ నెంబర్ క్రియేట్ చేసుకోవాలి పొలం ఉన్న ప్రతి ఒక్కరు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి పీఎం కిసాన్ అమౌంట్ పడుతుంది అని అన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర రా గ్రామాల్లో ఓబులాపురం గ్రామంలో పూర్తయింది మిగతా గ్రామాల్లో ఇంకా పూర్తి కాలేదని తెలిపినారు అలాగే గ్రామంలో కాలవలు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని రోడ్లపైకి నీళ్లు వదలకూడదని ఈ ఇంకుడు గుంతలు ప్రభుత్వమే ఖర్చుతో పూర్తి చేయొద్దని సర్పంచులు వారి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన చేయాలని ఎంపీడీవో అన్నారు తాసిల్దార్ మాట్లాడుతూ ఎమ్‌డిఓలు ఐదు గ్రామాల్లోఖాళీగా ఉన్నాయి శంకరబండ కొంగనపల్లి గుర్రపాడు దోసలోడికి నాగసముద్రం ఖాళీగా ఉన్నాయి శంకర్ బండలో రీసర్వే జరిగింది ఇప్పుడు రీ సర్వే మొదలవుతుంది రైతులు ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలి అన్నారు జీవో నెంబర్ 13 అందరికీ ఇల్లు అని ఇచ్చారు కానీ ఒక ఇంటి పట్టా ఇవ్వాలంటే17 కారణాలు ఉన్నాయి బిపిఎల్ కింద ఉండాలి గతంలో హౌసింగ్ ఉంటే రద్దు చేయించుకోవాలి నాలుగు చక్రాలు వాహనం ఉండదు గవర్నమెంట్ ఎంప్లాయ్ ఉండరాదు అలాగే పాత కొత్తచెరువు టూరిజం కోసం రెండు ఎకరాలు అప్పట్లో ప్రభుత్వం ఇచ్చింది కానీ అక్కడ టూరిజం వాళ్ళు ఏ పని మొదలు పెట్టలేదు కాబట్టి అది కూడా భూమిని వెనక్కి తీసుకుంటాం అని తాసిల్దార్ అన్నారు.

ఘనంగా చక్రస్నానం వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, ప్రధాన అర్చకులు తిరుమల తిరుపతి సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 5వ రోజు విశ్వ కేశన ఆరాధన, యాగశాల ప్రవేశము, ద్వారా తోరణ, ధ్వజకుంబ పూజ, నిత్య, శాంతి, మూలమూర్తి గాయత్రి హెమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు వారి శిష్య బృందం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన తర్వాత ప్రత్యేక పల్లకిలో పట్టణ పురవీధులలో ఉదయం సూర్యప్రభవాహనము, సాయంత్రం అశ్వవాహనంలో ఊరేగింపు నిర్వహించారు. సూర్యప్రభవాహన దాతలుగా జగ్గా చంద్రకళ, జగ్గా సాయి శివరాం, జగ్గా మౌనిక, అశ్వవాహన దాతలుగా మంచు కండి మంజువాని కీర్తిశేషులు గాదంశెట్టి ప్రకాష్ గుప్తా నిర్వహించారు. ఉభయ సేవాకర్త దాతలకు వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా కమిటీ వారు సన్మానించారు. వాహన దర్శన కార్యక్రమాలకు ముందు స్వామివారి చక్రస్నానం వేడుకలు అత్యంత వైభవంగా అర్చకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ చక్రస్నాన వేడుకలు అందర్నీ ముగ్దుల్ని చేశాయి. అర్చకులు మాట్లాడుతూ ఈ అష్టాదశ వార్షిక బ్రహ్మో త్సవాలు ఈనెల 12వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదా నంద దత్త జాన బోధ సభ ట్రస్టు కమిటీ సభ్యులు మేటికల కుల్లాయప్ప,దత్త శివ, బేల్దే నాగప్ప,సాగా సురేష్, శంకర సంజీవులు,రంగా,శీన,గుడ్డటి రామాంజనేయులు, ఎస్బిహెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీసేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రెవెన్యు డివిజనల్ అధికారి, ఆనంద కుమార్ తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి భూమి క్రమబద్ధీకరణ పథకం (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని,ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేయబడును. దరఖాస్తుదారు పూర్తి వివరాలను నిర్దేశించిన దృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్‌లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆ తేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తా మన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యు శాఖ మరియు జిల్లా కలెక్టరు శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆదేశాల మేరకు అత్యంత వేగంగా, ప్రామాణికమైన దరఖాస్తు విధా నాన్ని మీసేవ ద్వారా అందుబా టులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువన ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్ర రేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వంద శాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవ ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. క్రమబద్ధీకరణకు ఆక్రమదారుడు సిద్ధంగా లేనప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. లేఅవుట్‌లో ప్రజోపయోగం కొరకు కేటాయించిన స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు, మేతబీడు పోరంబోకు స్థలాలు, ప్రజోపయోగం కొరకు రిజర్వ్ చేసిన భూములు, ఖనిజ సంపద, క్వారీలు కలిగిన భూములు, స్థానిక సంస్థల భూములు, మునిసిపాలిటి పరిధిలో గల రాస్తాలు, రైల్వే భూములు, దేవాదాయ శాఖ భూములు, అటవీ భూములు జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయడం జరుగదు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారులై ఉండకూడదని, నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ.10,000,పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300 లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్సీసీ రూఫ్, ఆస్ బెస్టాస్ రూఫ్ ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటా మన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీలిస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసిల్దార్లు తుది జాబితాను ఆర్డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టరుకు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చా బాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 3లో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం బాలింతలకు, గర్భవతులకు సరఫరా చేస్తున్న నాణ్యమైన బియ్యం, కంది పప్పు, మంచి నూనె, పాలు, గుడ్లును గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికా ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, అంగన్వాడి కార్యకర్తలు శశికళ, సోమేశ్వరి, చంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

లీలావతి ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు లీలావతి వృద్ధాశ్రమంలో దాతలు వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపురం మగ్గం చిన్న వెంకటరాముడి మనవడు ప్రేమ్ రక్షిత రెండో పుట్టినరోజు సందర్భంగా మంచి కార్యం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి విక్రమ్ తెలిపారు.

మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన సీఐ

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద పి జీఎస్ కాజా వారి మిత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం కేంద్రాన్ని మంగళవారం ఉరవకొండ అర్బన్ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన నాయుడు ప్రారంభించారు, వేసవి కాలంలో ప్రజల యొక్క దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సీఐ హర్షం వ్యక్తం చేశారు. గత 8సంవత్సరాలగా ప్రజల దాహార్తి తీర్చడానికి మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్న నిర్వాహకులను ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఆసుపత్రిలో గర్భిణీలకు భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు భోజనం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి పేర్కొన్నాడు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందివ్వాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల 12వ తారీకు గర్భిణీ స్త్రీలకు భోజనం, షిరఫ్ లు పంపిణీ చేస్తామన్నారు. అందులో భాగంగానే గర్భిణీ స్త్రీలకు భోజనము, సిరప్పులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అరవింద నారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ యం.రాజానాయుడు, వై. హరిత లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డు వినాయక గుడి వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో చుట్టుపక్కల కాలనీల ప్రజలు టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తారు మిక్సింగ్‌ను పంపారు. మంగళవారం ఉదయం మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, తొగట వీర క్షత్రియ రాష్ట్ర యువజన కార్యదర్శి తాంద్ర విక్రమ్, తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠారెడ్డి, స్టోర్ డీలర్లు మహమ్మద రఫీక్, నరసింహ చౌదరి, నరేంద్ర, తదితర టిడిపి నాయకులు దగ్గర ఉండి స్పీడ్ బ్రేకర్లు వేయించారు. ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు వేయించినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.